


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

మంగళవారం 09 డిసెంబర్ 2025

పేజీలు - 08


### రోడ్డు ప్రమాదంలో సీనియర్ అసిస్టెంట్

## కుమారి మృతి




**తొండూరు మేజర్‌న్యూస్ :** తొండూరు మండలపరిదిలోని మదూరు గ్రామ సమీపంలో లారీ, ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో తొండూరు తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ జి.కుమారి అక్కడికి అక్కడే మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఎస్.ఐ. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతి చెందడం పట్ల కార్యాలయ సిబ్బంది కన్నీటి పర్యంత మయ్యారు.

### క్వాంటం వ్యాలీ

## దేశానికి దిక్సూచి


### వీటిని సద్వినియోగం చేసుకోవాలి

### ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం మారుతున్న టెక్నాలజీకీ అణుగుణంగా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని, క్వాంటం కంప్యూటింగ్ పై దృష్టి సారించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేసిందని, ఇది దేశానికే దిక్సూచి అని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. గత ఆరు రోజులుగా కొనసాగుతున్న క్వాంటం కంప్యూటింగ్ ..మిగతా 2పేజీలో

# భూములు భద్రమేనా?



### ప్రజల ఆస్తి ప్రముఖుల పాలు

### కడప జిల్లాలో అక్రమ రిజిస్ట్రేషన్లు

### పల్లెల నుంచి పట్టణాల వరకు కబ్జాలే కబ్జాలు

**కడప జిల్లాలో ఇటీవల వెలుగులోకి వస్తున్న భూవివాదాలు, నకిలీ పత్రాలతో జరుగుతున్న అమ్మకాలు, ప్రభుత్వ భూములపైనే రహస్యంగా జరుగుతున్న ఆక్రమణలు ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. జిల్లాలోని పట్టణాల నుంచి గ్రామాల వరకు భూముల రిజిస్ట్రేషన్లలో జరుగుతున్న అక్రమాలు సాధారణ ప్రజల జీవనాన్ని కుదిపేస్తున్నాయి. గత రెండేళ్లలో పాత రిజిస్ట్రేషన్ పుస్తకాలు కనిపించకపోవడం, వారసత్వం పేరుతో నకిలీ అఫిడవిట్లు తయారుచేయడం, ఒకే భూమిని పలువురికి అమ్మడం వంటి ఘటనలు తరచూ బయటపడుతున్నాయి. దీనితో జిల్లా మొత్తం భూముల భద్రతపై భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.**

**కడప జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్:** ఇటీవల జిల్లాలో సుమారు ఐదు వందల కోట్ల విలువ చేసే భూములు అనుమానాస్పదంగా బదిలీ అయిన విషయంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ పరిశీలనలో ప్రభుత్వ భూములు, అసైన్ చేసిన భూములు, కోర్టు వివాదాల్లో ఉన్న భూములు కూడా నకిలీ పత్రాల ఆధారంగా ఇతరుల పేర్లకు మారిపోయినట్టు బయటపడింది. పలుచోట్ల లింక్ పత్రాలు మార్చి పెట్టడం, రికార్డు పుస్తకాలలో పేజీలు లేకపోవడం, ప్రత్యేక అనుమతులు లేకుండా పాత రిజిస్ట్రేషన్లను తిరగ రాయడం వంటి విచిత్ర పరిస్థితులు నమోదయ్యాయి. దీనితో జిల్లా కలెక్టర్ అనేక రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో మరో ముఖ్యమైన పరిణామం సజ్జల కుటుంబానికి చెందిన భూముల పరిశీలన సమయంలో వెలుగులోకి వచ్చింది. మొత్తం అరవై మూడు ఎకరాలకు పైగా ఉన్న ఈ భూములలో అధిక భాగం అడవి భూమిలేనని, మిగిలినవి సాగునీటి శాఖ పరిధిలోని భూములేనని ..మిగతా 2పేజీలో

### అర్జీదారులు సంతృప్తి చెందేలా...

## నాణ్యమైన పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ..మిగతా 2పేజీలో

### ఎరువుల దుఖాణాలల్లో..

## ఆకస్మిక తనిఖీ



**చాపాడు, మేజర్‌న్యూస్:** చాపాడు మండలంలోని పలు ఎరువుల దుకాణాలను సోమవారం కమలాపురం ఏడిఏ నరసింహారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. తనిఖీలల్లో భాగంగా డీలర్లకు లైసెన్స్‌లో ..మిగతా 2పేజీలో

### పుష్పగిరి క్షేత్రంలో

## పూతన కుడ్యశిల్పం వెలుగులోకి

### అందాల రాక్షసి పూతన శిల్పం పూరాణ వైభవం వెల్లడి



**వల్లూరు మేజర్‌న్యూస్:** ప్రసిద్ధ దక్షిణకాశీ, పంచనదీ క్షేత్రం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం గాలి గోపురంపై చెక్కబడిన పూతన కుడ్యశిల్పం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోందని రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ ఆదివారం తెలిపారు, వల్లూరు మండల పరిధిలోని పుష్పగిరిలో పర్యటించిన బొమ్మిశెట్టి రమేష్ మాట్లాడుతూ పురాణాల ప్రకారం పూతన ఒక రాక్షసి, పూతన అంటే కుళ్లిపోవడం అని భావిస్తారని గత జన్మలో ఆమె బలి చక్రవర్తి కుమార్తెగా పుట్టిందని పురాణాలు పేర్కొంటాయని చెప్పారు, శ్రీకృష్ణుడు తోటి బాలసఖులతో ఆడుకుంటున్న సమయంలో పూతన ఒక అందమైన యువతిగా వేషం వేసుకొని వచ్చి, బాల కృష్ణుని విషపూరిత పాలిచ్చి హతమార్చాలని ..మిగతా 2పేజీలో

# భూములు భద్రమేనా?

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ప్రకటించింది. అనుమతులు లేకుండానే నిర్మాణాలు జరగడం, చాలాభాగంలో ఆక్రమణ జరిగినట్టు సాక్ష్యాలు లభించడంతో ప్రభుత్వం ఈ భూములను స్వాధీనం చేసుకోవాలని ఆదేశించింది. ఈ చర్య జిల్లా ప్రజల్లో పెద్ద చర్చకు దారి తీసింది. జిల్లాలో భూములపై జరుగుతున్న ఈ అక్రమాల నేపథ్యంలో ప్రభుత్వం తహసీల్దార్లకు ప్రత్యేక అధికారాలు ఇవ్వడం మరో ముఖ్య సంఘటన. అసైన్ చేసిన భూములు, ప్రభుత్వ భూములు లేదా దేవాలయ భూములను ఎవరు అక్రమంగా రిజిస్టర్ చేసినా, తహసీల్దారు స్వయంగా ఆ రిజిస్ట్రేషన్లను రద్దు చేయగలిగే అధికారం ఇవ్వడం ద్వారా ప్రజలకు కొంత భరోసా కలిగింది. కానీ రిజిస్ట్రేషన్ మాఫియా నెట్‌వర్క్ పట్టు బిగువుగా ఉండటంతో ఈ అధికారాల అమలు ఎంత మాత్రం సజావుగా సాగుతుందనేది చర్చనీయాంశమైంది. కడప జిల్లాలో భూమి మాఫియా నడిపే పద్ధతులు కూడా ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాల్సినవే. మరణించిన వ్యక్తుల పేరుతో నకిలీ వారసత్వ పత్రాలు తయారు చేయడం, పాత రికార్డు పుస్తకాలు కనిపించకుండా చేయడం, ఒకే సర్వే నంబర్‌ను పలుచోట్ల చూపించడం, చెరువుల పరిధిలో ఉన్న భూములను కూడా వ్యక్తుల పేర్లకు మార్చడం వంటి రకాలుగా ఈ మాఫియా పనిచేస్తున్నట్టు అనేక ఫిర్యాదులు నిరూపిస్తున్నాయి. చెరువు పరిమితి తగ్గిపోవడం, వర్షాకాలంలో నీరు నిల్వ కాకపోవడం, రహదారి భూములు ప్రైవేటు వ్యక్తుల పేర్లకు మారిపోవడం కూడా కడప జిల్లాలో ఇటీవలే సంభవించిన ఘటనలే. ఈ అక్రమాల ప్రభావం నేరుగా ప్రజలపైనే పడుతోంది. పిత్రార్జిత భూములు మాయమవడం, కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రావడం అధికమవుతోంది. కష్టార్జితంతో భూములు




కొనుగోలు చేసిన వారే ఎక్కువగా మోసపోయినట్లు తెలుస్తోంది. ప్రభుత్వానికి చెందిన భూములు అక్రమంగా వ్యక్తుల పేర్లకు మారిపోవడం వల్ల ప్రజా సంపద కోల్పోతుంది. చెరువుల పరిధిలో అక్రమ రిజిస్ట్రేషన్ జరిగితే గ్రామాలు వరద ముప్పుకు గురవుతున్నాయి. కడప జిల్లాలో జరుగుతున్న ఈ ఘటనలు ఒక్కటంటే ఒక్కటి కాదు. భూముల రక్షణ కోసం వ్యవస్థలో ఉన్న లోపాలు, సంబంధిత శాఖల్లో ఉన్న నిర్లక్ష్యం, పత్రాలపైనే ఆధారపడే విధానం మొత్తం కలిసి ఒక పెద్ద సమస్యగా మారింది. కడపలో భూముల సమస్య ఇప్పుడు కేవలం ఆస్తి వివాదం కాదు. ప్రజల భద్రత, భవిష్యత్తు, జీవనోపాధి అన్నీ ఈ సమస్యతో ముడిపడి ఉన్నాయి.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి..!

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో పాటు, వివిధ శాఖ ల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞ ప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడు వులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికా రులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెం దేలా అర్జీలనుపరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జి లపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు.అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండాచూడాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీక రించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సి ఈ ఓ ఓబులమ్మ, డి.ఆర్.డి.ఏ, మెప్మా పి.డి లు. జి.రాజ్యలక్ష్మి, కిరణ్ కుమార్,డిప్యూటీ కలెక్టర్లు వెంకటపతి, శిరీష, రంగస్వామి వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పుష్పగిరి క్షేత్రంలో పూతన కుడ్యశిల్పం వెలుగులోకి

(మొదటి పేజీ తరువాయి)

పన్నాగం పన్నిందని వివరించారు, అయితే బాలకృష్ణుడు ఆమె రొమ్ము పాలను పీలుస్తూ, ఆమె ప్రాణాలను హరించాడని, ఆ క్షణంలో మాతృత్వం చూపినందుకు ఆమెకు పెంపుడు తల్లి స్థానాన్ని పురాణాలు అర్థం చేస్తున్నాయని పేర్కొన్నారు, ఈ కుడ్యశిల్పంలో పూతన తన కుడికాలును మడచి, ఎడమ కాలును కొద్దిగా ఎత్తుగా ఉంచుకొని, బాలకృష్ణునిని రెండు చేతులతో ఎత్తుకుని ఉన్నట్లుగా శిల్పంలో స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు, కుడిచేయిని బాలకృష్ణుని ఎడమ తొడపై, ఎడమచేయిని ఆయన వీపుపై ఉంచి, తన ఎడమ రొమ్ము ద్వారా విషపాలిచ్చే భంగిమలో ఆ శిల్పాన్ని శిల్పులు అద్భుతంగా తీర్చిదిద్దారని చెప్పారు, తరాలుగా తల్లులు తమ శిశువులకు పాలిచ్చే భంగిమను అత్యంత సహజంగా ప్రతిబింబించడం ఈ శిల్ప ప్రత్యేకతగా నిలుస్తోందని వివరించారు, అదే విధంగా పూతన తలపై వదులుగా ఉన్న జుట్టు, పెద్ద ముఖం, పెద్ద చెవులు, నోట్లో కోరల స్వరూపం వంటి లక్షణాలను శిల్పులు అపూర్వంగా చిత్రీకరించారని తెలియపరిచారు..


## ఎరువుల దుఖాణాలల్లో ఆకస్మిక తనిఖీ

(మొదటి పేజీ తరువాయి)



పొందుపరిచిన హెూల్ సేల్ డీలర్ల వద్దనుండే ఎరువులను తెప్పించుకోవాలని, స్టాక్ బోర్డు ప్రతి దినము అప్డేట్ చేయాలని తెలిపారు. ఈపాస్ మిషన్ లోని స్టాక్ నిల్వలు గోడౌన్ నిల్వలను పరిశీలించారు. ఎమ్మార్పీ ధరలకు నుంచి ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని దేవీ పద్మలత మొదలగు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్వాంటం వ్యాలీ దేశానికి దిక్సూచి



(మొదటి పేజీ తరువాయి)

వర్క్ షాప్ సోమవారం పూర్తి అయింది. డైరెక్టర్ మాట్లాడుతూ క్వాంటం కంప్యూటింగ్ వర్క్ షాప్ ని సద్వినియోగం చేసుకుని విధ్యార్థులు రీసెర్చ్ పేపర్, పేటెంట్ రాసి పరిశోధనలను పారిశ్రామిక రంగంలో వినూత్న ఆవిష్కరణలకీ ఉపయోగ పడుతుందన్నారు. అలాగే డా.జ్ఞాన్ యల్లా ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ డా.రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, రత్నకుమారి, సుధాకర్ రెడ్డి, అరుణ్, భాస్కరయ్య, కార్తీక్, పవన్ తదితర అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సంఘసేవకుడు ఉప్పలపాటి భాస్కర్ దుస్తుల వితరణ


### దివ్యాంగులకు ఆత్మవిశ్వాసం కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారు - మానవతా సంస్థ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్:** మెదడు మినహా మరి ఏ ఇతర అవయవము పనిచేయని, ప్రఖ్యాత శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్, అంతరిక్షంలోని కృష్ణ బిలాలపై పరిశోధనచేసి, భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి అందుకున్నారని, అవయవాలు ముఖ్యం కాదు, అచంచలమైన ఆత్మవిశ్వాసం, అంకితభావంతో కూడిన వజ్రసంకల్పం, అద్వితీయమైన మనో ధైర్యం విజయతీరాలను చేరుస్తుందనే విషయాన్ని నేటి దివ్యంగులు గ్రహించి, విశ్వవిజేతలైన భారత మహిళా అంధుల క్రికెట్ జట్టును ఆదర్శంగా తీసుకుని, అవకాశాలను వినియోగించుకుని అద్భుతాలు సృష్టించాలని మానవత సంస్థ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ వికలాంగుల వారోత్సవాల సందర్భంగా పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏపీ దివ్యాంగుల నెట్ వర్క్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వికలాంగుల దినోత్సవ కార్యక్రమంలో ప్రముఖ సంఘసేవకులు సంఘమిత్ర సిరాజుద్దీన్ శిష్యుడు, బుక్స్ డిస్ట్రిబ్యూటర్ ఉప్పలపాటి విజయభాస్కర్, మానవతా సంస్థ అధ్యక్షులు తదితరులు అంధుల లిపి ప్రదాత లూయి బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి అర్పించారు. అనంతరం ఉప్పలపాటి భాస్కర్ సమకూర్చిన దుస్తులను 25 మంది దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా దాత ఉప్పలపాటి విజయభాస్కర్ మాట్లాడుతూ, తనగురువు సంఘమిత్ర సిరాజుద్దీన్ ప్రోత్సాహంతో తాను, గత రెండుదశాబ్దాలుగా కడప జిల్లాలో పలు సేవాకార్యక్రమాలు చేపడుతున్నట్లు, అవయవాలులేని దివ్యాం



గులకు సేవచేయడం ఆదైవసేవతో సమానమని, గతంలో కడపజిల్లా ఎస్పీగా పనిచేసి, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర డిజిపిగా పనిచేస్తున్న వీసీ.సజ్జనార్ స్ఫూర్తితో, భవిష్యత్తులో పులివెందుల వికలాంగుల శిక్షణ కేంద్రానికి తనవంతు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసి దివ్యాంగ యువతకు ఉపాధి కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, మానవతాసంస్థ పులివెందుల శాఖ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సంఘమిత్ర సిరాజుద్దీన్ కుమారుడు గోల్డ్ స్మిత్ షేక్ మహమ్మద్ రఫీ, విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శిని మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి నాయకుడు పోలిరెడ్డి...!



**బద్వేల్,మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీకి చెందిన 34వ వార్డు కౌన్సిలర్ చక్రపాణి ఉమాని వైసిపి పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియమించడంతో సోమవారం మర్యాదపూర్వకంగాచక్రపాణి ఉమా 34 వార్డ్ ఇంచార్జి పూనిపర్తి అనిల్ కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వంకెల పెద్ద పోలి రెడ్డి , నియోజకవర్గ మాజీ యువజన విభాగం అధ్యక్షులు కామిరెడ్డి సుధాకర్ రెడ్డి, సాయిరాం డైరీ అధినేత పాపిశెట్టి వీరాంజనేయులు కలిసి శాలవాటు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## మహిళల భద్రత కోసమే ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్లు

### పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.రమణారెడ్డి




**మైదుకూరు, మేజర్‌న్యూస్:** మహిళల భద్రకోసమే పోలీస్‌లు ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్లు ఏర్పాటు చేస్తున్నట్లు మైదుకూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.రమణారెడ్డి తెలిపారు. సోమవారం మైదుకూరు పట్టణంలోని కేసినగర్‌లో మహిళలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మహిళల భద్రత కోసం ప్రభుత్వం మరియు పోలీసులు చేబడుతున్న కార్యక్రమాలు మరియు హెల్ప్ లైన్ నంబర్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి తో పాటు అర్బన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 11వ తేదీన చాపాడు మండల సర్వసభ్య సమావేశం : ఎంపీడీవో

**చాపాడు, మేజర్‌న్యూస్:** చాపాడు మండల సర్వసభ్య సమావేశం ఈనెల 11వ తేదీన గురువారం ఉదయం 10:30కు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సభా భవనంలో నిర్వహించబడునని తెలిపారు. కావున మండలంలోని యావన్మంది మండల పరిషత్ ప్రాథమిక నియోజకవర్గ సభ్యులు మరియు సర్పంచులు వీలు కల్పించుకొని ఈ సమావేశమునకు తప్పక హాజరు కావలసినదిగా కోరారు. చాపాడు మండలానికి సంబంధించిన వివిధ శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించిన అంశాలపై పూర్తి సమాచారంతో హాజరు కావలసినదిగా కోరారు. మండల స్థాయి అధికారులందరూ వారి శాఖలకు సంబంధించిన నివేదికలను సమావేశానికి ఒకరోజు ముందే సమర్పించవలసినదిగా కోరారు. క్రింది స్థాయి సిబ్బంది కాకుండా మండల స్థాయి అధికారులే తప్పక హాజరు కావాలని తెలిపారు.

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్పలు



**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎగువ రామాపురం గ్రామానికి చెందిన అయ్యప్ప మాలధారణ భక్తులు సోమవారం శబరిమలకు బయలు దేరారు 41 రోజులు నియమ నిష్టలతో అయ్యప్ప దీక్షలు చేపట్టి అయ్యప్ప దీక్ష పూర్తి కావడంతో శబరిమలకు గురుస్వామి ఎక్కింటి ఆంజనేయులు ఆధ్వ ర్యంలో పుణ్యక్షేత్రాలు చూసుకుంటూ వెళ్లి శబరిమల అయ్యప్ప స్వామి దర్శ నానికి వెళ్ళారు. అనంతరం అయ్యప్పలకు మధ్యాహ్నం నర్రా రమణారెడ్డి బిక్ష ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో గురు స్వామి,బోడనబోయిన నారాయణ యాదవ్,మిత్రులు పంగా ప్రసాద్ రెడ్డి, సూరా రామకృష్ణారెడ్డి,నీరెడ్డుల వీర నారాయణ , పావుకొల్ల దాదావలి, పెద్దిరెడ్డి నారాయణరెడ్డి, బోయిల రోసిరెడ్డి, కుందూరు గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## రామలక్ష్మమ్మకు నివాళులర్పించిన వైసీపీ నాయకులు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం చల్లగిరిగెల పంచాయతీ మంగనపల్లి గ్రామానికి చెందిన దగ్గుపాటి రామలక్ష్మమ్మ గుండె పోటుతో మరణించడం జరిగింది. సోమవారం ఈ విషయం తెలుసుకున్న మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, రంగసముద్రం పంచా యతీ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి , జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ మరియు వైసీపీ నాయకులు ఆమె పార్థిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో పదవ తరగతి స్టడీ మెటీరియల్ పంపిణీ




**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం ఎగువ రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 10వ తరగతి విద్యార్థులకు యుటి ఎఫ్ రాష్ట్ర కమిటీ ప్రత్యేకంగా తయారుచేసిన స్టడీ మెటీరియల్ కలసపాడు మండల యుటిఎఫ్ అధ్యక్షులు జి బాలఓబయ్య పాఠశాల ప్రధానో పాధ్యా యురాలు జె. మెర్సీమాలిని ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందంతో తయారు చేయబడిన ఈ స్టడీ మెటీరియల్ 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్షల భయాన్ని పోగొట్టి పరీక్షలు మంచిగా వ్రాసి మంచి మార్కులు సంపాదించు కొనుటకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. మండల అధ్యక్షులు బాల ఓబయ్య మాట్లాడుతూ యుటి ఎఫ్ ఎప్పుడు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికే పరిమితం కాకుండా ప్రభు త్వ విద్యారంగ పరిరక్షణకు నిరంతరం తోడ్పడుతుందని, పేద బడుగు బల హీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు నిరంతరం కృషి చేస్తుందని అందులో భాగంగా ప్రతి సంవత్సరము నిష్ణాతులైన ఉపాధ్యా య బృందంచే మోడల్ ప్రశ్న పత్రాలను రూపొందించి విద్యార్థులకు అందుబా టులో ఉంచుతుందన్నారు. యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ ఈరి బాల జోజి మాట్లాడుతూ ఈ స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకుంటే ఖచ్చితంగా 100% ఫలితాలను సాధించవచ్చు అని, విద్యార్థులు తప్పకుండా ఈ మెట రియల్ ప్రకారం సాధన చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలస పాడు మండల యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, ఆర్థిక కార్యదర్శి సురేష్ రవికుమార్, యుటిఎఫ్ సభ్యులు ఆర్ బాలయ్య పాల్గొన్నారు.

# పెద్దజుటూరులో వైకాపా సంస్థాగత నిర్మాణ కమిటీల ఏర్పాటు

### వైఎస్ఆర్సీపీ గ్రామ కమిటీలు ప్రారంభం ...కన్వీనర్, జడ్పీటీసీ,ఎంపీపీ

### పార్టీలో కోవర్టులకు తావు లేదు..పార్టీ విధేయులకు పెద్ద పీట

**వేముల, మేజర్‌న్యూస్:** వేముల మండలంలోని స్థానిక పెద్దజుటూరు గ్రామ పంచాయతీలో సోమవారం మధ్యాహ్నం వైకాపా సంస్థాగత నిర్మాణ కమిటీల ఏర్పాటుకు వైకాపా మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారా యణ, మాజీ పిసిబి సభ్యులు మరక శివకృష్ణ రెడ్డి, ఎంపీటీసీ రామచంద్రరెడ్డి, చప్పిడి విజయ భాస్కర్ రెడ్డి,వెంకట రామిరెడ్డి,సర్పంచ్ రామలక్షుమ్మ, ఆద్వర్యం లో కమిటీల నిర్మాణం చేపట్టారు. పెద్దజుటూరు లోని స్థానిక చంటినయన మఠం ప్రాంగణంలో గ్రామస్థులతో కలసి రచ్చబండ నిర్వహించి వైకాపా నా యకులు కార్యకర్తలు అభిమానులుతో కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచే వైసిపి పార్టీని మరింత పటిష్టం గా సంస్థాగతంగా బలోపేతం చేయాలని పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కమిటీల నియామక కార్యక్రమం జరుగుతోందన్నారు. పార్టీలో కోవర్టులకు తావు లేదు అని అలాంటి వారిని గుర్తించాలని అన్నారు. పార్టీ కి విధేయులు పా ర్టీ కోసం కష్ట పడ్డ వారికి కమిటీలో సముచిత స్థానం కల్పించాలని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన, పనిచేస్తున్న కార్యకర్తలకు సరైన గుర్తింపు ఇవ్వా లనే లక్ష్యంతో జగనన్న ఉన్నారని భవిష్యత్ లో కమిటీ సభ్యులకు అన్ని విధా లుగా ప్రాధాన్యత ఉంటుందని ప్రజలకు మేలు చేయడమే ధ్యేయంగా పార్టీ పని చేస్తుందన్నారు. కమిటీల ద్వారా కూటమి ప్రభుత్వం అరాచకాలను ఎండకడ దాం అని, జగన్ అన్నను మళ్ళీ ముఖ్యమంత్రి నీ చేద్దాం అని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా వచ్చేది మన ప్రభుత్వమేనని జగనన్న 2.0 ద్వారా ప్రతి కార్యకర్తకు న్యాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటారు అని అన్నారు.



రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి వైసిపి పార్టీని గెలిపించాలని కోరారు. ఎన్నికలలో గెలిచి వైసీపీ సత్తా చాటాలన్నారు ప్రజలకు కార్యకర్తలకు ఏ ఇబ్బంది కలిగిన మీరు అర్ధరాత్రి ఫోన్ చేసినా సమస్యకు స్పందించి పరిస్కరిస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ రామచంద్ర రెడ్డి,చప్పిడి విజయ భాస్కర్ రెడ్డి,వెంకటరామిరెడ్డి, హేమాద్రి రెడ్డి,సర్పంచ్ రామలక్షుమ్మ, నారాయణ స్వామి,శివారెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,రాఘవ రెడ్డి,హరి,శేఖర్,విశ్వనాథ రెడ్డి,వీర రెడ్డి,పీటర్,ప్రేమ్,బీసీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్,ఐటీ విభాగం సుభాష్ రెడ్డి,సోషల్ మీడియా సోహైల్,మదన మోహన్ రెడ్డి,నాయకులు కార్యకర్తలు అభిమానులు కొత్తగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు ఉన్నారు.

# శాస్త్రీయ ప్రతిభను వెలికి తీయడానికి కౌశల్ పరీక్షలు ఉపయోగపడతాయి

### డీఈవో డా.షంసుద్దీన్

**కడప సిటీ, మేజర్‌న్యూస్ :** కడప: 8.12.25 కౌశల్ జిల్లా స్థాయి విద్యార్థులకు బహుమతుల ప్రధానం సందర్భంగా డీఈవో డాక్టర్ శంషద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో చదువుచున్న విద్యార్థులలో శాస్త్రీయ ప్రతిభను పెంపొందించడానికి కౌశల్ టాలెంట్ పరీక్షలు దోహదపడు తున్నాయన్నారు ఈ సందర్భంగా కౌశల్ జిల్లా కోఆర్డినేటర్ విజయమోహన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 103 పాఠశాలల నుండి క్విజ్, రీల్స్, పోస్టర్ ప్రజెంటేషన్ కి సంబంధించి 1200 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేశారు వారిలో పాఠశాల స్థాయి 980 మంది విద్యార్థులు పరీక్షల్లో పాల్గొన్నారు. వారి నుంచి 120 మంది జిల్లా స్థాయిలో పరీక్ష రాశారు. వారి నుండి 12 మందిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. వీరిలో ఆరుమంది క్విజ్ పోటీలకి, ఇద్దరు విద్యార్థులు రీల్స్ పోటీలకి, పోస్టర్ ప్రజెంటేషన్ 1 కు ఇద్దరు, పోస్టర్ ప్రజెంటేషన్ 2 కు ఇద్దరు విద్యార్థులు ఎంపిక కాపడ్డారు. ఈ సందర్భంగా విజేతలకు మొదటి బహుమతిగా 1500 రూపాయలు రెండో బహుమతి కింద రూ. 1000 నగదుతో పాటు మెమెంటో, ప్రశంశాపత్రాలను డీఈఓ అందజే శారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌశల్ జాయింట్ కోఆర్డినేటర్ సత్యమూర్తి, సైన్స్ మ్యూజియం క్యూరేటర్ రెహ్మాన్, సర్ సీవీ రామన్ సైన్సు క్లబ్ కడప గౌరవాధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసులు, నిత్యానంద రెడ్డి, గంగాధర్, భోగా వెంక టసుబ్బయ్య, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్, స్కూల్ కోఆర్డినేటర్లు కృష్ణారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, చెన్నయ్య, చంద్రశేఖర్, రామసుబ్బమ్మ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీ లలో అందె వంశిక జడ్పీహెచ్ఎస్ దువ్వూరు, కె. మమత జడ్పీహెచ్ఎస్



గర్ల్స్ చెమ్ముమియాపేట, కడప ఎల్. తనిస్కా జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ చెమ్ముమి యాపేట, కడప విద్యార్థులు ప్రథమ బహుమతి పొందారు. అలాగే క్విజ్ పోటీలలో ద్వితీయ బహుమతి కింద 1. సింధు జడ్పీహెచ్ఎస్ చిలమకూరు, వై. ప్రవీణ్ రెడ్డి మునిసిపల్ హైస్కూల్ రామేశ్వరం, ప్రొద్దుటూరు, ఎస్. తబస్సుమ్ జడ్పీహెచ్ఎస్ మిటాయిగిరి, జమ్మలమడుగు విద్యార్థులు ప్రథమ బహుమతి పొందారు. అలాగే రీల్స్ విభాగంలో ప్రథమ బహుమతిజి. తిరుపతమ్మ జడ్పీహెచ్ఎస్ కల్లూరు, ద్వితీయ బహుమతి దీపిక జడ్పీహెచ్ఎస్ చిలమకూరు, పోస్టర్ విభాగంలో ప్రథమ బహుమతి ఎస్. బిందు శ్రీ జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ చెమ్ముమియాపేట కడప, ద్వితీయ బహుమతి ఎన్. రీమా జడ్పీహెచ్ఎస్ కల్లూరు, పోస్టర్ 2 ప్రథమ బహుమతి పి. వెంకట తెజేశ్వర్ జడ్పీహెచ్ఎస్ కల్లూరు, పోస్టర్ 2 ద్వితీయబహుమతి షేక్ సహెరా బాను జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పులివెందుల. రాష్ట్ర స్థాయికి ఎంపికయిన విద్యార్థులు ఈ నెల 27వ తేదీ తిరుపతి జాతీయ సంస్కృత యూనివర్సిటీ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనవలసి ఉంటుందన్నారు.

## రైతంగా సమస్యలపైన డిసెంబర్ 10న ఆందోళన జయప్రదం చేయండి. సిపిఐ




**కమలాపురం, మేజర్‌న్యూస్ :** డిసెంబర్ 10తేదిన రైతంగా సమస్య పైన తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం లో రైతులు పాల్గొన్ని విజ యవంతం చేయాలని ఎంవి ఎంవిసుబ్బారెడ్డి ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షు లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా రైతం గం ఎదురుకుంటున్న సమస్యలు పరిష్కరించాలని. కూటమి ప్రభుత్వం రైతుల పట్ల మొండి వైఖరి నశించాలని సిపిఐ. రైతుసంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళన కార్యక్రమని జయప్రదం చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది. కాబట్టి మెంత తుపాన్, దిత్వ తుపాన్ వలన పంట నష్ట పోయినా రైతులు ఆం దోళన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి జి. నాగేశ్వరరావు రైతు సంఘం జిల్లా ఉపాధ్య క్షులు మల్లికార్జున రెడ్డి. రైతులు రామిరెడ్డి, చెన్నప్ప, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఐచర్ మినీ లారీ

### ఓబులేసుకు తీవ్ర గాయాలు, రిమ్స్‌కు తరలింపు



**వల్లూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పాపాగ్ని నది కట్ట సమీపంలో సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది, పెద్దపుత్త గ్రామానికి చెందిన ఓబులేసు ద్విచక్ర వాహనంపై రోడ్డుకు ఎక్కే సమయంలో, కడప నుంచి ఎర్రగుంట్ల మాలేపాడు దిశగా యూరియా లోడుతో వెళ్తున్న ఐచర్ మినీ లారీ అతివేగంగా వచ్చి ఢీకొట్టింది, ఈ ప్రమాదంలో ఓబులేసు తీవ్రంగా గాయపడ్డాడు, సమా చారం అందుకున్న వెంటనే వల్లూరు ఎస్సై శివ నాగిరెడ్డి తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన ఓబులేసును 108 అంబులెన్స్ ద్వారా కడప రిమ్స్‌కు తరలించారు, అతని ఆరోగ్యం పై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది..

## బద్వేల్ అర్బన్ -2 యస్. ఐ గా బాధ్యతలు చేపట్టిన జయరాములు



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్సై2 గా జయరాములు సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. జిల్లా ఉన్నత అధికారుల ఉత్తరువుల మేరకు రిపోర్ట్ చేయడమైనది ఆయన తెలిపారు.. గతంలో కడప జిల్లా మరియు అన్నమయ్య జిల్లాలో విధులు నిర్వహించారని అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ సిబ్బంది సహకారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అదేవిధంగా తమ పరిధిలోకి ఏవైనా బాధితులసమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే విచారించి బాధితులకు సరైన న్యాయం చేసేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి ఆయనకు అభినందనలు తెలిపినారు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యత

**తాలూకా ఎస్ఐ తులసి నాగప్రసాద్**



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని మరియాపురం సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్, మాదక ద్రవ్యాల వల్ల జరిగే అనర్థాలపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళా జాగృతి టీమ్ నార్కోటిక్ సెల్ ఈగల్ సెల్ సభ్యులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కడప తాలూకా ఎస్ఐ తులసి నాగప్రసాద్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి పౌరుడు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ అమ్ముతున్నట్లుగాని ఎవరైనా వాడుతున్నట్లుగాని కనిపిస్తే వెంటనే 1972 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని విద్యార్థులకు తెలియజేశారు.

## ఉల్లి రైతును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి


**- ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి**

**- రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏ.వి.రమణ**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏ. వి.రమణ,ఆధ్వర్యంలో శనివారం దువ్వూరు తహసిల్దార్ సంజీవరెడ్డి ని కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ సంవత్సరం ఖరీఫ్ కాలంలో కడప జిల్లాలో కురిసిన అధిక వర్షాలను తట్టుకొని ఉల్లి పంటను పండించిన రైతుకు గిట్టుబాటు ధర లేక నష్టపోతున్న సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి ఉల్లి రైతుకు హెక్టార్కు 50 వేల రూపాయలు సహాయం అందిస్తామని ప్రకటించి రెండు నెలలు పూర్తితున్న ఇప్పటివరకు ఒక్క రైతు కూడా ఒక్క రూపాయి ఇవ్వకపోవడం చాలా దారుణమని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి రైతును ఆదుకోవాలని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏ వి.రమణ, మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి మాడిశెట్టి సహదేవుడులు పేర్కొన్నారు. కడప జిల్లాలో ఉల్లి రైతులు ఎదుర్కొంటున్న సమస్యను వినతి పత్రం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసిఉల్లి రైతుకి ఇచ్చిన హామీని అమలు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు ఉల్లి రైతుకి ఇచ్చిన హామీని అమలు చేసి రైతులను ఆదుకోవాలని,సమస్య పరిష్కారం అయ్యేవరకు రైతు సేవా సమితి రైతులు, ప్రజా సంఘాలతో కలిసి దశలవారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుందనితెలిపారు. అందులో భాగంగా ఈనెల15వ తేదీన రైతు సేవాసమితి ఆధ్వర్యంలో కడప కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం జరుగుతున్నందున దువ్వూరు మండల ఉల్లిరైతులు, రైతు శ్రేయోభిలాషులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రమణ కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి దువ్వూరు మండల నాయకులు అర్థాకుల కృష్ణయ్య, కటారు రాఘవేంద్ర, అర్థాకుల పట్టాభి రామయ్య, కడియం సీతారాముడు తదితరులు పాల్గొన్నారు.

## వై.సి.పి. గ్రామస్థాయి కమిటీ ఏర్పాటు.. హాజరైన ముఖ్య అతిథులు



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** కమలాపురం నియోజకవర్గం, పెండ్లిమర్రి మండలం, పాత సంగటి పల్లె పంచాయతీలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా గ్రామస్థాయి కమిటీ ఏర్పాటు సమావేశాన్ని వెల్లటూరు ఎంపీటీసీ నాగ మల్లారెడ్డి స్వగృహ పరిసర ప్రాంతంలో మండల కన్వీనర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం విశేషం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్‌సీపి కడప జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నరేన్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్ర భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని పటిష్టం చేయటానికి గ్రామస్థాయి నుంచి కమిటీల రూపంలో బలోపేతం చేయాలని పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి నిర్ణయించారని, ఈ కమిటీ నిర్మాణ ప్రక్రియను రాష్ట్రంలో తొలిసారిగా కడప పార్లమెంటు లోని కమలాపురం నియోజకవర్గంలో ప్రారంభించటం గర్వకారణం అని తెలిపారు.. ఏర్పాటు చేసే కమిటీలు రాష్ట్రానికి రోల్ మోడల్ గా నిలవాలని ఆకాంక్షిస్తూ ఈనెల 15 వ, తేదీ లోపు అన్ని కమిటీలను ప్రకటించాలని ఆదేశించినట్లు తెలిపారు.. ప్రతి గ్రామంలో పార్టీకి అభిమానులు చురుకైన కార్యకర్తలను గుర్తించి కమిటీల్లో చేర్చాలని కోరారు కమిటీల్లో ఉండే కార్యకర్తల డేటా నేరుగా జగనన్న డాష్ బోర్డుకి లింక్ అవుతుందని సంక్రాంతి కల్లా వారికి పార్టీ గుర్తింపు కార్డులు జారీ చేస్తామని తెలిపారు. అలాగే కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా పార్టీ అండగా ఉంటుందని, జగనన్నను ముఖ్యమంత్రిగా చేసే వరకు ఈ కమిటీలు అవిశ్రాంతంగా పోరాడాలని, పనిచేయాలని పిలుపునిచ్చారు.. జగనన్న 2.0లో కార్యకర్తలే పరిపాలనలో కేంద్ర బిందువుగా ఉంటారని రాబోయేది జగనన్న ప్రభుత్వమే అని నమ్మకంగా చెప్పారు. ప్రభుత్వం ప్రజలను మోసం చేసి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శిస్తూ పేదల పక్షాన పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కార్యకర్తలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు ఉద్యమించాలి

**జిల్లా సహాయ కార్యదర్శి చంద్ర పిలుపు**

**బి కోడూరు మేజర్‌న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై విద్యార్థులు ఉద్యమించాలని అఖిల భారత విద్యార్థి ( సమాఖ్య) జిల్లా సహాయ కార్యదర్శి చంద్ర కోరారు సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయం జేవి భవనం నందు ఏఐఎస్ఎఫ్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.... విద్య ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ కావడం వల్ల పేద విద్యార్థులకు అందని ద్రాక్షల మారిందని ఎంతో ఉన్నత ఆశలతో విద్యార్థులు చదువుకున్నప్పటికీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని బడ్జెట్ కేటాయింపుల్లో విద్యార్థులకు సరిపడ నిధులు కేటాయించకపోవడం సరికాదని రాష్ట్రంలో వైద్య రంగాన్ని పిపిపి భాగస్వామ్యం సరికాదని రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలో లేనప్పుడు ఒక మాట వచ్చిన తర్వాత మరో మాట మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు బద్వేల్ పట్టణంలో విద్యాసంస్థలలో నెలకొని ఉన్న సమస్యల కోసం ఏఐఎస్ఎఫ్ నాయకులు పనిచేయాలని ఆయన కోరారు ఈ సమావేశంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, పట్టణ కార్యదర్శి బాలు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్ పీటర్ పాల్గొన్నారు . ఏఐఎస్ఎఫ్ నూతన కార్యవర్గం: ఏఐఎస్ఎఫ్ నూతన పట్టణ సమితి ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా:- వెంకటరమణ, కార్యదర్శిగా: .ప్రశాంత్, కోశాధికారిగా:-చందు, సహాయ కార్యదర్శులుగా: వర్మ,జగన్ తరుణ్, ఉపాధ్యక్షులుగా ప్రవీణ్, శేషు గోవిందు ఎన్నుకున్నట్లు తెలిపారు.





## టీటీడీ కళ్యాణ మండపాలను పరిశీలించిన టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి




**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజకవర్గంలోని టీటీడీ కల్యాణ మండపాలను పరిశీలించేందుకు బీజేపీ నేత, టీటీడీ బోర్డ్ మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా పులివెందుల టీటీడీ కల్యాణ మండపం వద్ద వారికి కూటమి నాయకులు సాదర స్వాగతం పలికారు. రాష్ట్ర మార్క్ ఫైడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి, తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి పులివెందుల టీడీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి, సాయి కృష్ణారెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. టీటీడీ కల్యాణ మండపాలను వెంటనే పూర్తి చేయాలని టీటీడీ కల్యాణ మండపాలు 80% పూర్తి అయ్యినాయి. మిగిలిన పెండింగ్ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కొరడమైనది .దీనివల్ల సామాన్య, మధ్యతరగతి భక్తులు ప్రైవేట్ ఫంక్షన్ హాళ్లలో అధిక ధరలు వెచ్చించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో శుభకార్యాలు జరుపుకునే అవకాశం కల్పించడానికి మరియు హిందూ ధర్మ ప్రచారానికి ఈ మండపాలు ఎంతో అవసరం. కావున, దయచేసి మీరు చొరవ తీసుకుని, నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తి చేయించి భక్తులకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మహేశ్వర రెడ్డి, నవీన్ ,ఉపేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అయ్యన్న పాత్రుడుకు శ్రీనివాసరెడ్డి స్వాగతం



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** కడప జిల్లా పర్యటనకు విచ్చేసిన శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు విమానాశ్రయంలో సోమవారం టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం పొట్ల దుర్తి చేరుకుని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మాతృమూర్తి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర నాయకులు హరిప్రసాద్, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** తిరుపతి యస్.వి. మెడికల్ కాలేజ్ లో 1997 వ సంవత్సర మెడికల్ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో వైసీపీ రాష్ట్ర వైద్యుల విభాగం సెక్రటరీ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు. విజయవాడలో డాక్టర్ గోపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి 25 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. మెడికల్ కాలేజ్ లో చదివిన మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకొని తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. వారంతా ఎక్కడెక్కడ ఏ వైద్య రంగాలలో ఉన్నారన్న విషయాలు తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల ప్రాంత డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎస్ కళ్యాణ చక్రవర్తి పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ 28 సంవత్సరాలు తర్వాత తోటి విద్యార్థులతో కలిసి ఈ ఉత్సవాన్ని జరుపుకోవడం ఎంతో ఆనందకరంగా ఆహ్లాదకరంగా ఉందని, ఇలాంటి వేడుకలను తరచుగా జరుపుకుంటూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వేడుకలకు ఆర్గనైజర్స్ అయినటువంటి వైద్యులు గోపాల్, మహేందర్, సులేమాన్, రవి తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# స్వచ్ఛ నగరం కోసం అందరూ కృషి చేయాలి : కమిషనర్ మనోజ్ రెడ్డి



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దాలంటే అందరు సహకారం అవసరమని కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి తెలిపారు. సోమవారం నగర పర్యటనలో భాగంగా ఆయన హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ 30వ డివిజన్ పర్యటించారు. ఈ సందర్భంగా సెవెన్ రోడ్స్ సర్కిల్, ఓల్డ్ బస్ స్టాండ్, గోకుల్ లాడ్జ్ సర్కిల్, వన్ టౌన్ సర్కిల్ వంటి ప్రధాన కూడళ్లను సందర్శించి, ఆయా ప్రాంతాల్లో సానిటేషన్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే ప్రధాన రహదారులన్నీ ఉదయం 6 గంటల లోపు శుభ్రం చేయాలని, వీధులలో చెత్త తొలగింపు పనులను వెంటనే చేపట్టాలని సానిటేషన్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ , సెక్రటరీలు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను త్వరగా పరిష్కరించండి



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను నగరపాలక అధికారులు త్వరగా పరిష్కరించాలని కమిషనర్ మనోజ్ రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా నగర ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను కమిషనర్ ప్రత్యక్షంగా స్వీకరించి, వాటిపై సంబంధిత శాఖాధికారులతో చర్చించారు. ప్రజల సమస్యలు పరిష్కారం పై అలసత్వం వహించవద్దని సంబంధించిన అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాకేష్ , సూపరింటెండింగ్ ఇంజినీర్ చెన్నకేశవ రెడ్డి, డెప్యూటీ కమిషనర్ రాంబాబు, సిటీ ప్లానర్ శ్రీమతి శైలజ , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులకు బిఎల్‌వో విధుల నుండి మినహాయింపు ఇవ్వండి

### మండల తహసీల్దార్ కు సచివాలయ ఉద్యోగుల వినతి



**కలసపాడు మేజర్‌న్యూస్:** గ్రామ సచివాలయ ఉద్యోగులు డిపార్ట్మెంట్ విధులు మరియు వివిధ రకాల సర్వే లతో మానసిక ఒత్తిడి గురి అవుతున్నారని, అధిక పని భారం కల్గిన వారికి బి ల్వోవిధుల నుండి మినహాయింపు ఇవ్వాలని కలసపాడు మండలం తహసీల్దార్ మధుర వాణి ని కలిసి యునైటెడ్ వెల్ఫేర్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేశ్వర రెడ్డి వినతి పత్రం అందించి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్బంగా సిద్దేశ్వర రెడ్డి మాట్లాడుతూ. బి ల్వో విధులు సచివాలయ ఉద్యోగుల తో పాటు అర్హత కల్గిన 13 రకాల డిపార్ట్మెంట్ వారికి కూడ కేటాయించాలని, లేకుంటే బి ల్వో విధులు నిర్వర్తించే వారికి వారి డిపార్ట్మెంట్ విధుల నుండి మినహాయింపు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, అలాగే సెలవు దినాలలో బి ల్వో విధుల పేరిట సమావేశాలు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేసారు. ఈ సందర్బంగా తహసీల్దార్ మధుర వాణి గారు సానుకూలంగా స్పందించి, సచివాలయం లో పని భారం కల్గిన ఉద్యోగులు మా ద్రుష్టి కి విజ్ఞప్తి చేస్తే, అటువంటి వారికి బి ల్వో విధుల నుంచి మినహాయించి ఇతరులకు కేటాయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో కలసపాడు డిజిటల్ అసిస్టెంట్ సగిలి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలి

- తహసీల్దార్ వై. సంజీవరెడ్డి
- ఎంపీడీఓ జె. సుబ్బారెడ్డి



**దువ్వూరు,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని తహసిల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డి లు మండల అధికారులను ఆదేశించారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీఓ సుబ్బారెడ్డి, వివిధ శాఖల మండల అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి, సుబ్బారెడ్డి లు మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు మండల అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. మండల అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జిలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులనుతెలిపారు. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, ఉపాధి హామీ ఏపీవో లక్ష్మీ నారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సౌజన్య, కళావతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో సోమవారం ఘనంగా ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ 66వ ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని తెలిపారు. అదేవిధంగా ప్రపంచ విభిన్న ప్రతిభావంతో దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన ఇంద్రధనస్సు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విభిన్న ప్రతిభావంతుల నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు. ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా వికలాంగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని సంక్షేమ పథకాలు అవకాశం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌసీపీర్ హనుమంతు సావిత్రి కృష్ణవేణి మాబు అంజలి సుబ్బయ్య దివ్యాంగులు పాల్గొన్నారు.




# ఓరియెంటెడ్‌గా టెట్ క్వశ్చన్ పేపర్ అప్లికేషన్ - సైకాలజీ లెక్చరర్ నాగేశ్వరరావు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** టెట్ క్వశ్చన్ పేపర్ అప్లికేషన్ ఓరియెంటెడ్ గా వస్తుందని సైకాలజీ లెక్చరర్ నాగేశ్వరరావు సూచించారు. సోమవారం స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లోని జెవివి కార్యాలయం లో టెట్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు శాసనమండలి మాజీ సభ్యులు %ం% జెవివి రాష్ట్ర అధ్యక్షులు కె. ఎస్. లక్ష్మణరావు పంపిన సైకాలజీ మెటీరియల్స్ ను సైకాలజీ ఎక్స్పర్ట్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు విద్యార్థులతో మాట్లాడుతూ క్వశ్చన్ పేపర్ అప్లికేషన్ ఓరియెంటెడ్ గా వస్తోందని, కాన్సెప్ట్ ను పూర్తిగా అవగాహన చేసుకొని చదవాలని ఈ మెటీరియల్ ను అందరూ బాగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండరును ప్రభుత్వం విడుదల చేయాలని, ఉద్యోగాల ఇవ్వలేని స్థితిలో నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు సునీత, ప్రధాన కార్యదర్శి రాజేష్, కళ్యాణ్ కృష్ణ, కో ఆర్డినేటర్ బాల నరసింహులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఘనంగా కలర్స్ డే వేడుకలు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో కలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కరస్పాండెంట్ బంద్రెడ్డి చక్రపాణిరెడ్డి వెల్లడించారు. సోమవారం విధ్యార్థులు వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. చిన్నారుల ప్రసంగాలు, నృత్యాలు మరింత ఆహ్లాదకరంగా నిలిచాయి. కరెస్పాండెంట్ హాజరై వీరి సృజనాత్మకతను ప్రోత్సాహించారు. ఇలాంటివి విద్యను ఆసక్తికరంగా నేర్చుకోవడంలో తోడ్పాటు అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్యరెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ పైపులైన్ పనులు పరిశీలన



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని భాకరాపురంలో అక్షయ డాబా వద్ద జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను మున్సిపల్ కమిషనర్ రాముడు పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీలో భూగర్భ డ్రైనేజీ పైప్లైన్ వల్ల ప్రజలకు ఇబ్బంది కలకుండా సమస్యలు తలెత్తకుండా పనులు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్కు సూచించారు. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను వెంటనే అధికారులు దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. సమస్యలు విని ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు.

## హోం మంత్రికి స్వాగతం పలికిన జిల్లా ఎస్పీ



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పర్యటన నిమిత్తం సోమవారం విమానంలో కడప ఎయిర్‌పోర్ట్ కు వచ్చిన రాష్ట్ర హోం శాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత ను జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందచేశారు.

## జెండర్‌పై వి.వో.ఏ. లకు శిక్షణ




**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మండలంలోని వెలుగు కార్యాలయంలో సోమవారం నాడు వెలుగు వి.వో.ఏ.లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది.. ఈ కార్యక్రమానికి పెండ్లిమర్రి సబ్ ఇన్స్పెక్టర్ మోహన్ కుమార్ గౌడ్ హాజరై మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు..అలాగే ఐ.సి.డి.ఎస్. సూపర్ వైజర్ శంషద్దీన్, మరియు భాగ్య లక్ష్మి మహిళా రక్షణ పై చట్టాల పై కల్పించారు ఈ కార్యక్రమంలో వెలుగు ఏ.పి.ఎం. బాలస్వామి సీ.సీ.లు లక్ష్మీదేవి, గంగిరెడ్డి, నాగభూషణం, రామ నాగయ్య మండల సమాఖ్య అధ్యక్షురాలు స్వర్ణలత, కోశాధికారి లక్ష్మీ కేశవులు పాల్గొన్నారు.

## ఆఖిల భారత రెడ్డి సంఘము లో నియామకాలు

**- జిల్లా ఉపాధ్యక్షులుగా వేమా నారాయణరెడ్డి**

**- జిల్లా కార్యదర్శిగా జక్కు చంద్రశేఖర్ రెడ్డి లను నియామకం**

**- ఏబిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డి**






**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** అఖిల భారత రెడ్డి సంఘము వైయస్సార్ జిల్లా ఉపాధ్యక్షులుగా వీరపునాయన పల్లె మండలానికి చెందిన వేమా నారాయణరెడ్డి, జిల్లా కార్యదర్శిగా దువ్వూరు మండలానికి చెందిన జక్కు చంద్రశేఖర్ రెడ్డి లను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మురుకూటి రామ భూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో పదవులు నియామకం జరిగినట్లు తెలిపారు. వివిధ పదవులు పొందిన వారికి అఖిల భారత రెడ్డి సంఘము తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు. మీ నాయకత్వంలో రెడ్డి యువత, మహిళాలు ఐక్యంగా ముందుకు సాగి, సమాజాభివృద్ధి దిశగా మరింత కృషి చేస్తారని మనస్పూర్తిగా ఆశిస్తున్నాము. రెడ్డి సమాజం ఐక్యమే మన బలం మీ సేవా ప్రయాణం విజయవంతం కావాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాము అని తెలిపారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై సంతకాల సేకరణ



**ముద్దనూరు మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, కడప పార్లమెంటు సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి ల ఆదేశాల మేరకు, రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా, ముద్దనూరు మండలంలోని తిమ్మాపురం గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్టు ముద్దనూరు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## జగన్ మాటలు ప్రజలు నమ్మకూడదు - మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** జగన్ మాటలు ప్రజలు నమ్మ కూడదని మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి సూచించారు. సోమవారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ టిటిడి ఛైర్మన్లుగా నాస్తికులను, అన్యమతస్తులను నియమించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. హిందూ మత వ్యతిరేక భావాలు కలిగిన వీరు ఆలయ ప్రతిష్ట దెబ్బతినేలా చేశారన్నారు . అదే విధంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గత 3 రోజుల క్రితం విలేఖరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ పరకామణీ చోరీ కేసును చిన్న చోరీ అనడం సబబు కాదన్నారు. ఈ చోరీ విషయమై లోక్ అదాలత్ ద్వారా రాజీ యత్నానికి ప్రయత్నించడం దుర్మార్గమని విమర్శించారు. అదే విధంగా బోలే బాబా డెయిరీ నుండి కల్తీ నెయ్యి విక్రయించి తిరుమల లడ్డూ పవిత్రతకు విఘాతం కలిగించారని దుయ్యబట్టారు. అదేవిధంగా ఈ కేసు విచారణలో వున్న సిబిఐ అధికారులు గోపీనాథ్ జెట్టి, కృష్ణయ్యలను, పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల విషయంలో డిఐజీ కోయ ప్రవీణ్ ను అమర్యాదగా మాట్లాడటం సరికాదని తెలిపారు. కాగా పలు కేసులలో పూర్తి సాక్ష్యాధారాలతో అరెస్టయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,




జోగి రమేష్, కొండారెడ్డి లాంటి వారిని అమాయకులని మాట్లాడటం సిగ్గు చేటన్నారు. మూడు రాజధానుల విషయంలో విలేఖరులు ప్రశ్నిస్తే దాటవేత ధోరణి చూస్తే ఆయనకే ఆయన పాలసీ మీద నమ్మకం లేనట్లుందని తెలిపారు. గత ప్రభుత్వంలో క్రాప్ ఇన్సూరెన్స్, ఇన్ పుట్ సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్ ను నాశనం చేసిన జగన్ నేడు రైతుల పట్ల మొసలి కన్నీరు కార్చుతున్నారని ఆరోపించారు. ప్రజలు అతని మాటలు నమ్మరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షామీర్ బాష, టప్పా మహబూబ్ బాష తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ సెయింట్ పాల్ సియస్ఐ టౌన్ చర్చిలో ముందస్తు క్రిస్టమస్ వేడుకలు ప్రారంభం...!

### ప్రత్యేక ఆహ్వానితులను అర్బన్ సీఐ లింగప్ప దంపతులు


**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని శివవడంలో గలసెంట్ పాల్ సియస్ఐ టౌన్ చర్చి లో ముందస్తు క్రిస్టమస్ వేడుకలు ప్రారంభం అయ్యాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప దంపతుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్నియూత్ కౌన్సిల్ మెంబర్ రాజా లారెన్స్ మరియు మింటు జయంత్ నాయకత్వంలో సపోజ్ క్రిస్టమస్ వేడుకను భక్తి శ్రద్దలతో క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. చర్చి ప్రాంగణమంతా విభిన్న రకాల విద్యుత్ దీపాల అలంకరణలతో బద్వేల్ పట్టణానికి తలిమానికంగా చర్చి నిర్వాహకులు ఏర్పాటు చేశారు.ఎంతో అట్టహాసంగా కీర్తనలతో విద్యుత్ దీపాల కాంతుల మధ్య కన్నుల పండుగగా వేడుకలు నిర్వహించడంతోపాటు సండే స్కూల్ చిన్నారులు,యూత్ మరియు మహిళ సాంస్కృతి కార్యక్రమాలు వేడుకలలో పాల్గొన్న అందరిని అలరించాయి.స్పెషల్ స్పీకర్గా నంద్యాలకు చెందిన రెవరెండ్ వినయ్ కుమార్ దైవ సందేశాన్ని భక్తులకు అందించారు. అనంతరం చర్చి కమిటీ నిర్వాహకులుకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బద్వేల్ పట్టణ సిఐ లింగప్ప దంపతులకు మెమెంటో మరియు శాలువతో సీనియర్ రిపోర్టర్ జానీ నంద్యాల దయాసిస్ కౌన్సిల్ మెంబర్ దినేష్ పాల్ ఘనంగవారినిసత్కరించారు. ఈ కార్యక్రమంలో చర్చి కమిటీ నిర్వాహకులు యూత్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.






## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రమహిళా విభాగం కార్యదర్శిగా కందుల వాసంతిరెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ మహిళ విభాగం రాష్ట్ర కార్యదర్శి గా కందుల వాసంతి రెడ్డి నియామకం అయినట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. ఈ సందర్భంగా వాసంతి రెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన వైసీపీ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డికి, ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కి ముందుగాహృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని కలిసి దుశ్శాలువ తో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేస్తూ, వైసిపి పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను ప్రతి ఒక్కరూ సమిష్టిగా కలుపుకొని పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వాసంతిరెడ్డి తెలిపారు. వాసంతి రెడ్డి ప్రస్తుతము అఖిల భారత రెడ్డి సంఘం మహిళ జిల్లా అధ్యక్షురాలుగా , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలుగా పనిచేస్తూ ఉంది. వాసంతి చేసిన సేవలను గుర్తించి రాష్ట్రస్థాయిలో పదవి లభించింది. కందుల వాసంతిరెడ్డి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గ్రామ వాలంటీర్ గా పని చేశారు. ఆయన అనేక మీటింగ్లలో చెప్పారు వాలంటీర్ల గురించి మాట్లాడుతూ రేపొద్దున మీరే రాష్ట్రాన్ని నడిపించే నాయకులవుతారని, చెప్పిన విధంగానే గ్రామ వాలంటీర్ స్థాయి నుంచి రాష్ట్ర మహిళా కార్యదర్శిగా నియమించారు.



## విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలలో ఆసక్తి ఎంతో అవసరం ఎంఈఓ బి. రమాదేవి

**కడప మేజర్‌న్యూస్ :** ప్రస్తుతమున యుగంలో విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలలో ఆసక్తి ఎంతగానో అవసరమని ఎంఈఓ బి రమాదేవి అన్నారు. సోమవారం కడప నారాయణ విద్యాసంస్థల పాఠశాలల జోనల్ స్పోర్ట్స్ మీట్ వేడుకల్లో ఎంఈఓ రమాదేవి, ఏజీఎం తోపాటు నారాయణ విద్యాసంస్థలకు సంబంధించిన స్పోర్ట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు .కడప నగర శివారులోని స్విస్ట్ ఇంజనీరింగ్ కళాశాలలో నారాయణ పాఠశాలలకు సంబంధించిన నారాయణ ప్రీమియర్ లీగ్ కడప జోన్ సంబంధించిన క్రీడల ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా వేడుకలకు జిల్లా వ్యాప్తంగా అన్ని నారాయణ విద్యాసంస్థలకు చెందిన హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి.రమాదేవి మాట్లాడుతూ క్రీడా పోటీలను ప్రారంభించడం గర్వంగా భావించడం అన్నారు. విద్యాపరంగా రోల్ మోడల్ గా నిర్మిస్తున్న నారాయణ విద్యాసంస్థల ఇలాంటి స్పోర్ట్స్ మీట్లను ఏర్పాటు చేసి ప్రోత్సహించడం మరింత సంతోషదాయకమన్నారు. భవిష్యత్తులో కూడా పాఠశాల యాజమాన్యం ఇలాంటి క్రీడ పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఆమె సూచించారు. విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ప్రస్తుతం ఉన్న సమాజంలో ప్రతి ఒక్కరూ విద్య తో పాటు క్రీడలలో కూడా ఆస్తి చూపాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్ లు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






సూర్య www.suryaa.com
మంగళవారం 09 డిసెంబర్ 2025

## దక్షిణ కాశీ పంచనదీ క్షేత్రంలో వైద్యనాథ స్వామి, కామాక్షి ప్రత్యేక దర్శనం

### పుష్పగిరిలో వివిధ అలంకారాల్లో దివ్యదర్శనం



వల్లూరు మేజర్‌న్యూస్ : మండల పరిధిలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం దక్షిణ కాశీ పంచనదీ క్షేత్రం శ్రీ వైద్యనాథ స్వామి దేవస్థానంలో భక్తులకు సోమవారం ప్రత్యేక దర్శనాలు లభించాయని ఆలయ అర్చకులు రాజేష్ శర్మ తెలిపారు, శ్రీ వైద్యనాథ స్వామివారిని దోతుల అలంకారంలో, శ్రీ కామాక్షి అమ్మవారిని పట్టు వస్త్రాల అలంకారంలో భక్తులకు శోభాయమానంగా దర్శనం కల్పించారు, పుష్పగిరి ప్రాంతంలో ఈ ప్రత్యేక అలంకార దర్శనాలు భక్తుల్లో భక్తిశ్రద్ధలను మరింత పెంచగా, ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది, భక్తులు విచ్చేసి స్వామివారి, అమ్మవారి దివ్యమూర్తులను నయనానందకరంగా దర్శించుకున్నారు.

## దివ్యంగ చిన్నారులకు తల్లి మొదటి గురువు - మాజీ ఎంఈఓ శేష శర్మ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** దివ్యంగ చిన్నారులకు తల్లి మొదటి గురువని మాజీ ఎంఈఓ గడియారం శేషశర్మ తెలిపారు. సోమవారం స్థానిక హౌసింగ్ బోర్డులోని భవిత కేంద్రం లో అంతర్జాతీయ ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన గడియారం శేషశర్మ మాట్లాడుతూ దివ్యంగుల అభివృద్ధి కి తల్లి తండ్రుల పాత్ర చాలా కీలకమైనదని, తల్లి మొదటి గురువని భవిత కేంద్రానికి ఎటువంటి సహాయ సహకారాలు అందించడానికి ముందు ఉంటానని వివరించారు. ఈ సందర్భంగా గడియారం శివ కళ మాట్లాడుతూ దివ్యంగులను దేవుడు మనకు ఇచ్చారంటే మనం మాత్రమే ఈ పిల్లల్ని భరించగలమని, పిల్లల అభివృద్ధికి ఉపాధ్యాయుల తో పాటు తల్లి సహకారం ఎంతో అవసరమని సందేశమిచ్చారు. ఈ సందర్బంగా భవిత కేంద్రం ఉపాధ్యాయురాలికి మంచి సేవభావం తో, విద్య బుద్ధులు, క్రమశిక్షణ నేర్పిన సంగీతకు శివ కళ సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో ఏపీహెచ్ బి కాలనీ మున్సిపల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు గురివిరెడ్డి, ఫిజియోథెరపిస్ట్ ఉస్మాన్ అలీ, భవిత ఉపాధ్యాయులు లక్ష్మిరెడ్డి, సాయి సుధా దివ్యంగులకు గిఫ్ట్స్ స్పాన్సర్ చేశారు. మాజీ ఎంఈఓ శేష శర్మ దివ్యంగుల దినోత్సవానికి భోజనాలు, కేశవరెడ్డి షామియానా, కుర్చీలు, స్నాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమం లో దివ్యంగుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. పిల్లలకు గిఫ్ట్స్ ప్రధానం చేశారు.

## ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడులో వాసవి మహిళా మండలి" అధ్యక్ష, కమిటీ, సలహా కమిటీ సభ్యుల పదవి ప్రమాణ స్వీకారోత్సవం స్థానిక అమ్మవారి శాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళా మండలి అధ్యక్షురాలు తుమ్మలపెంట సత్యవతమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పెద్ద శ్రేష్టి భవనాసి రమణయ్య, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కామిశెట్టి సుదర్శన్, యువజన సంఘం అధ్యక్షుడు జాలాది రవీంద్ర కుమార్ ముఖ్య అతిథులుగా హాజరైనారు. వాసవి మహిళా మండలి నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన శ్రీమతి చాటకొండు సరోజ ను, మరో నలుగురిని ప్రధాన కమిటీ సభ్యులుగా, మరో 12 మందిని సలహా కమిటీ సభ్యులుగా ఎన్నుకొని వారితో ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది. సుదీర్ఘ కాలం పాటు అనగా నేటివరకు మహిళా మండలికి అధ్యక్షురాలిగా సేవలు అందించిన శ్రీమతి తుమ్మలపెంట సత్యవతమ్మ ను, నూతనంగా మహిళ మండలి అధ్యక్షురాలుగా సోమవారం బాధ్యతలు స్వీకరించిన చాటుకొండు సరోజను ఆర్యవైశ్య సంఘం వారు, ఆర్యవైశ్య యువజన సంఘం వారు, వాసవి మహిళా మండలి వారు మరియు ఆర్యవైశ్యులందరూ ఘనంగా సన్మానించారు.

## నూతన విత్తన బిల్లు కాపీలను దహనం చేసిన ఏపీ రైతు సంఘం నాయకులు

చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ : సీకే దిన్నె మండలం లింగారెడ్డిపల్లెలో సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నూతన విత్తన చట్టం (సీడ్స్ బిల్–2025) కాపీలను రైతులు దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విత్తన బిల్లు పూర్తిగా ప్రైవేట్, కార్పొరేట్ విత్తన కంపెనీల ప్రయోజనాలను కాపాడే విధంగానే రూపొందించబడిందని తీవ్రంగా విమర్శించారు. నకిలీ, కల్తీ విత్తనాల వల్ల రైతులకు నష్టం జరిగినా కంపెనీలపై ఎలాంటి బాధ్యత ఉండదని, ఇది రైతు వ్యతిరేక చట్టమని పేర్కొన్నారు. రాష్ట్రాల హక్కులను హరించే విధంగా కేంద్రం విత్తన చట్టం తీసుకొస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. "సీడ్స్ బిల్– 2025 ఫెడరల్ వ్యవస్థను అణగదొక్కే చట్టం. ఆహార భద్రత, విత్తన స్వావలంబన, వ్యవసాయ భవిష్యత్తుకు ముప్పు కలిగించే నూతన చట్టం ఇది. భారత విత్తన రంగంపై బహుళజాతి కంపెనీల ఆధిపత్యాన్ని పెంచే ప్రమాదకర బిల్లు" అని దస్తగిరి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆర్థిక భద్రత, ఆహార భద్రతను కాపాడాల్సిన సమయంలో మోదీ ప్రభుత్వం కార్పొరేట్ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. వెంటనే నూతన విత్తన చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాలకృష్ణయ్య, మండల అధ్యక్షుడు చిన్న సిద్దయ్య, కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, రైతులు పాల్గొన్నారు.




## పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణకు వైసిపి కమిటీల సమావేశాలు

### పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి

పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెలమవారి పల్లె లో సోమవారం మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి అధ్యక్షతన, చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్లపల్లి కిషోర్, కౌన్సిలర్ కోడి రమణ వెలమవారిపల్లె నాయకులు రమేష్ నాయుడు ల ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చిస్తు, పార్టీని బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రజల్లోకి వెళ్లి గత ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాలను అభివృద్ధిని తెలియపరచి , స్థానిక సంస్థల ఎన్నికలలో వైసిపి విజయం సాధించే విధంగా కృషి చేయాలని వార్డు ప్రజలకు సూచిస్తూ, కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వంటి చర్యలను ప్రతి ఒక్కరూ ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని పలు విషయాలను సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నూరు భాష సంఘ అధ్యక్షుడు ఓ రసూల్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి, గ్రామ పెద్ద శేఖర్ నాయుడు ఫోటో స్టూడియో నాగేంద్ర మోహన్ యలమ వారిపల్లె వైసిపి మహిళా కార్యకర్తలు యలమవారిపల్లె వైసిపి కుటుంబ సభ్యులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## క్షయ వ్యాధి నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దాం


### భారతి సిమెంట్ చీఫ్ మేనేజర్ పి.భార్గవ్ రెడ్డి

ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ : సమిష్టి కృషితోనే క్షయ వ్యాధిని నిర్మూలించవచ్చని భారతి సిమెంట్ చీఫ్ మేనేజర్ పి.భార్గవ్ రెడ్డి అన్నారు. భారతి సిమెంట్ సిఎస్ఆర్ సహకారంతో,పెయిడ్ ఎన్జీఓ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని తిప్పలూరు గ్రామంలో ఎంపిపి పాఠశాలలో 100 రోజుల క్షయ వ్యాధి నిర్మూలన ప్రచారంలో భాగంగా అవగాహన ప్రచారం,ర్యాలీ నిర్వహించారు.ఉచిత వైద్య శిబిరం తో పాటు ఉచితంగా గళ్ళ,రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ ఒక భయంకరమైన అంటు వ్యాధి అని తెలిపారు. క్షయ రోగి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు క్షయ క్రిములు గాలి ద్వారా ఇతరులకు వ్యాపిస్తాయని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు గళ్ళ జ్వరము బరువు తగ్గడం, ఆకలి తగ్గడం, ఉమ్మిలో రక్తం పడడం తదితర లక్షణాలు ఉన్నవారు వెంటనే ప్రభుత్వాసుపత్రిలో సంప్రదించాలని సూచించారు. పెయిడ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కె. నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం క్షయవ్యాధి సోకిందని ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు. అనుమానం ఉన్నవారు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా గల పరీక్ష ఎక్స్ రే తీయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధి ఉన్నవారికి ఆరు నెలలకు సరిపడే ఖరీదైన మందులు ఉచితంగా అందజేస్తారని వివరించారు. ఎర్రగుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి, జ్యోత్స్న లు మాట్లాడుతూ గర్భధారణ సమయంలో క్షయ వ్యాధి వలన ప్రసిద్ధి సమస్యలు రావచ్చని తెలిపారు. క్షయ వ్యాధి ప్రమాద కారకాలలో రోగ నిరోధక శక్తి ప్రథమ కారకమని తెలిపారు.



మిగిలిన కారకాలలో మధుమేహం, మద్యపానం, ధూమపానం,అక్రమ మాదక ద్రవ్యాల వినియోగం ఉన్నాయన్నారు. భారతి సిమెంట్ సి.ఎస్.ఆర్ ఆధ్వర్యంలో, పెయిడ్ సంస్థ వారు ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమని తెలిపారు. అనంతరం తిప్పలూరు పురవీధుల గుండా మహిళలు, విద్యార్థులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నినాదాలు చేస్తూ క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. 192 మంది స్క్రీనింగ్ పరీక్షలకు హాజరు కాగా 85 మందికి గళ్ళ, రక్త పరీక్షలు నిర్వహించారు. వైద్యులు ప్రజలను ఉచితంగా పరీక్షించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతి సిమెంట్ సి. ఎస్.ఆర్ ఇంచార్జ్ డి.మదన్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్లు ఓబులేసు, సునీల్,సిహెచ్ఓ లు మస్తాన్ వల్లి, లక్ష్మీ ప్రసన్న హెల్త్ అసిస్టెంట్ వేణుగోపాల, ఏఎన్ఎం శేషమ్మ, ఆశా కార్యకర్తలు, పెయిడ్ సంస్థ సిబ్బంది ఆది,రాజా రెడ్డి,ల్యాబ్ టెక్నీషియన్లు ప్రేమ్, భార్గవ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలన చీకటి పాలన : డా.ఎన్.తులసిరెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్: కూటమి పాలన చీకటి పాలన అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 15 ఏళ్ల పాటు కూటమి అధికారంలో ఉండడం ఖాయమని, అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, రాష్ట్రం స్పీడ్ కు బ్రాండ్ అని మంత్రి లోకేష్ చెప్పడం హాస్యాస్పదం అన్నారు. 18 నెలలకే ప్రజలకు తలకు బొప్పి కట్టిందన్నారు. 15 ఏళ్లు కూటమి అధికారంలో ఉంటే ప్రజలకు గోచిపాత కూడా మిగలదని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రం అప్పుల్లో అధ్భుతమైన అభివృద్ధి సాధించిందని, అప్పుల్లో మాత్రమే స్పీడ్ కీ బ్రాండ్ గా మారిందన్నారు. రైతుల పరిస్థితి కడు దయనీయంగా ఉందని, ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. వ్యవసాయం దండగ అనే వాతావరణం ఏర్పడిందన్నారు. రైతులకు కనీసం గోనె సంచులు కూడా సరఫరా చేయలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. విద్యుత్ సర్దుబాటు చార్జీలు పెంపు, మద్యం ఏరులై పారుతుందని, ఇంటికి ఓ తాగుబోతును తయారు చేసే విధంగా తయారైందన్నారు. జూదం విచ్చలవిడిగా సాగుతోందని, పాఠశాలల్లో డ్రగ్స్, గంజాయి దష్ట సంస్కృతి ప్రవేశించిందన్నారు. సంక్షేమ హాస్టళ్లు సంక్షోభ హాస్టళ్లుగా తయారైనట్లు తెలిపారు. శ్రీశైలం డ్యాం కు ప్రమాద గంటికలు మ్రోగుతున్నాయని, రైతులు రగిలి పోతున్నారన్నారు. ఉద్యోగులు, నిరుద్యోగులు నిరాశతో ఉన్నారన్నారు. కూటమి పాలనలో మాటలు కోటలు దాటుతున్నాయని, తెడ్డు గడప దాటడం లేదన్నారు. ఇప్పటికైనా మాటలు తగ్గించి చేతల్లో పని తనాన్ని చూపించాలని తులసిరెడ్డి హితవు పలికారు.

## ఫిర్యాదుల పరిష్కారం పై దృష్టి పెట్టండి



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జి ల్లా పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీ నచికేతి విశ్వనాథ్ ఆదే శించారు. సోమవారము జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివి ధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమ స్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుండి ఫిర్యాదులు స్వీక రించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మా ట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకో వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె. ప్రకాష్ బాబు, మహిళా పి.ఎస్ డి.ఎస్.పి ఇ.బాలస్వామి రెడ్డి, డి.టి.సి డి.ఎస్పీ అబ్దుల్ కరీం పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్‌లతో నిఘా



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** కడప నగరంలో గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలకు పోలీస్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప టూ టౌన్ సి.ఐ జి.సుబ్బారావు ఆధ్వర్యంలో టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, జూదం, తదితర అసాంఘిక కార్యకలాపాలు జరిగే అనుమానిత ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, స్పెషల్ పార్టీ సిబ్బంది దాడులు నిర్వహిస్తున్నారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాల తో పాటు పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి జల్లెడ పడుతూ దాడులు నిర్వహిస్తూ నిందితులను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. అనుమానిత ప్రాంతాల నుండి పారిపోయిన నిందితులను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి వారిని పట్టుకుని కౌన్సిలింగ్ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. సోమవారం, మార్కెట్ యార్డ్, అల్మాస్ పేట,వక్కల పేట, సంగం పేట, బిస్మిల్లా నగర్, గౌస్ నగర్, సాయి పేట, నకాష్, దేవుని కడప చెరువు కట్ట, తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు.

## గ్రామాలలో పార్టీని అభివృద్ధి చేయడమే లక్ష్యం



**పులివెందుల మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాలలో కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపితం చేసే విధంగా గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ అజ్జుగుట్ట భాస్కర్ రెడ్డి తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ కమిటీలు ఏర్పాటు చేసిన తర్వాత గ్రామంలో పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలన్నారు. గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించాలన్నారు కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు సర్వోత్తమ్ రెడ్డి, రామమల్లేశ్వర్ రెడ్డి, దశరథ నాయక్ సర్పంచ్ రామాంజనేయులు పాపయ్య మాజీ ఎంపీపీ కుళ్లాయమ్మ గంగన్న వేణు గోపాల్ యాదవ్ భవాని సుమిత్ర మోహితినాయక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం ఆపాలి

**పులివెందుల మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రజల న్యాయమైన హక్కులను నిర్దాక్షిణ్యంగా ఉల్లంఘిస్తూ, రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించే చర్యలకు కూటమి ప్రభుత్వం తెరతీసిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం . ప్రజల డబ్బుతో నిర్మించిన ప్రజా వైద్య వనరులను కార్పొరేట్‌లకు అప్పగించడం అనేది ప్రజా ఆరోగ్యాన్ని రాబందులకు అప్పగించిన్నట్లే అన్నారు. ఈ అన్యాయ నిర్ణయానికి వ్యతిరేకంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో పులివెందుల మెడికల్ కాలేజీ ఎదుట నిరసన చేయడం జరిగింది . ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్యాంప్రసాద్ రాష్ట్ర అధ్యక్షుడు బి. నారాయణ లు మాట్లాడుతూ పేదలు, మధ్యతరగతి కుటుంబాలు ప్రభుత్వ వైద్య సేవలపై ఆధారపడి ఉన్నారు మెడికల్ విద్యను ప్రైవేటు వ్యాపారంగా మార్చే ప్రయత్నం సామాన్యుల భవిష్యత్తును పూర్తిగా దెబ్బతీస్తుంది అన్నారు. ఇది ప్రభుత్వ వైద్య విద్యా చదవాలనునే పేద, మధ్యతరగతి విద్యార్థులకు అన్యాయం చేయడమే అన్నారు.ఇది అభివృద్ధి పేరుతో వెనుకబడిన ప్రాంతాల పట్ల మరో భారీ అన్యాయం. కూటమి ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే తీవ్రస్థాయిలో ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వాన్ని గద్దె దించుతామని



తెలియజేసారు . విద్య, వైద్యంఇవి హక్కులు, వ్యాపారం కాదు. వీటిని ప్రైవేటీకరించే అధికారాన్ని రాజ్యాంగం ఎవ్వరికీ ఇవ్వలేదన్నారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఒక ప్రత్యేక వర్గం అంబానీ. అదానీల ప్రయోజనాలకు వాడుకునే పాలనను ఇక సహించేది లేదు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ముమ్మరం చేస్తూ, ప్రజా హక్కుల కోసం రాష్ట్రవ్యాప్తంగా తుఫాను లాంటి పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు .ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షులు కేసీ సుబ్బరాయుడు జిల్లా నాయకులు సగిలి రాజేంద్ర , మల్లేల జగదీష్, జాల జయవర్ధన్ పాల్గొన్నారు.

# ముగిసిన అమలోద్భవి మాత గుడి తిరుణాల

కాశినాయన మేజర్‌న్యూస్. కాశినాయన మండలంలోని అమగంపల్లి విచారణలో వెలసిన అమలోత్సవి మాత గుడి మహోత్సవాన్ని విచారణ గురువులు మరియు ప్రజలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఛాన్సర్ లక్కినేని ఆరోగ్య రాజు హాజరై దివ్య బల్లి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు సందేశం ఇస్తూ, దైవమార్గాన్ని విడనాడి సైతాను సోదనలకు గురై పాపము చేస్తే అందుకు బహుమానం మరణమేనని ఆయన అన్నారు. అనంతరం, పోరుమామిళ్ల డీన్ జాలా, విజయ భాస్కర్,అమగంపల్లి విచారణ గురువులు ఎస్. థామస్ మాట్లాడుతూ సమాజంలో దైవమార్గంలో ప్రజలు పయనించకుండా ద్వేషం, పగ,ప్రతీకారాలతో జీవితం సాగి స్తున్నారన్నారు.ఇదే గొప్పదని బావి స్తున్నారని కేవలం ఇవన్ని సైతాను సోదనలే అన్నారు.ప్రతి ఒక్కరు క్షమగుణం,ప్రేమ ,కరుణ కలిగి జీవించాలని కోరారు. క్షమా గుణం లేనప్పుడు నీవెన్ని పూజలు చేసిన వ్యర్థన్నారు. విశ్వసనీయత కలిగి జీవించాలని కోరారు. దేవాలయం పండుగ కొనియా డే ముందు పాప జీవితానికి ఫుల్ స్టాప్ పెట్టాలని కోరారు.ప్రతి బిడ్డ దేవుని బిడ్డగా జీవించాలని,రాబో యే క్రీస్తు రాకడ కు సిద్ధం




కావాలన్నారు. అమలోద్భవి మాత తిరుణాలకు వచ్చిన భక్తుల కు వైస్సార్సీ జిల్లా నాయకులు ప్రభాకర్ రెడ్డి, మల్లెపల్లెకు చెందిన జయచంద్ర కుటుంబం అన్నదానం నిర్వహించారు. అనంతరంఅమగంపల్లి,ఇటుగుళ్లపాడు,గ్రామాలకు చెందిన భజన బృందం తో భజన గురువులు రవికుమార్, శేఖర్,గురయ్య ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 15 మంది గురువులు 10 మంది సిస్టర్లు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.

# కార్యకర్తకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం కోసమే గ్రామ/వార్డు కమిటీల ఏర్పాటు

### మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి


**మైదుకూరు మేజర్‌న్యూస్ :** కార్యకర్తకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం కోసమే గ్రామ /వార్డు కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి అన్నారు. సోమవారం మైదుకూరు పట్టణంలోని 8వ వార్డు ఇంచార్జి మూలే భరత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో కార్యకర్తలకు అనుకున్నంత చేయలేకపోయామని అందువల్ల లోకల్ బాడీ ఎన్నికలే కాకుండా అన్ని ఎన్నికలలో పార్టీ సంస్థాగతంగా ప్రతిష్టం చేసికొనుటకు పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తకు గుర్తింపు లభించే విధముగా ఉండాలని ఉద్దేశంతో గ్రామ/ వార్డు కమిటీలతోపాటు అనుబంధ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వము ఏర్పడిన తరువాత కార్యకర్తలను పెట్టే కష్టానికి తట్టుకొని ఈ మూడు సంవత్సరాలు ఎవరైతే నిలబడతారో వారికి ప్రత్యేక స్థానం కల్పించడం కోసమే మాజీ ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు రావడం ఖాయమని, తర్వాత రోజుల్లో పార్టీలోకి చాలామంది వలసలు రాబోతున్నారని, వారికి కూడా గుర్తింపు ఇస్తారని అనుమానం కార్యకర్తల్లో కలగవచ్చునని, కానీ రేపు పార్టీలోకి వచ్చిన వారికి ఈ అవకాశం కలగదని తెలిపారు. గ్రామాలలో గ్రామాలలో పంచాయతీని ఒక యూనిట్ గా తీసుకొని, పట్టణాలలో వార్డును



ఒక యూనిట్ గా తీసుకొని కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క వార్డులో ఒక్కొక్క మెయిన్ కమిటీ ఒకటి ఉంటుందని కమిటీలు 15 మంది సభ్యులతో ఏర్పాటు చేయడం జరుగుతుందని తరువాత అనుబంధ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆ కమిటీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ, మహిళ, యువత, విద్యార్థి విభాగానికి సంబంధించిన సభ్యులు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చేపల షరీఫ్, మండల కన్వీనర్ నరసింహారెడ్డి, పట్టణాధ్యక్షుడు కేసి లింగన్న, జ్వాల నరసింహ శర్మ, పల్లెపోతుల కిరణ్మయి, పిల్లి నాగయ్య, దస్తగిరి, రామకృష్ణారెడ్డి తదితర వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టైలింగ్ పాండ్ వద్ద గ్రామస్తులు నిరసన

వేముల మేజర్ న్యూస్: వేముల మండలం లోని స్థానిక కణం కింద కొట్టాల వద్ద ఉన్నటువంటి యురేనియం ప్రాజెక్ట్ నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలను నిలువ ఉంచే టైలింగ్ పాండ్ వల్ల కొన్ని సంవత్సరాలుగా కణం కింద కొట్టాల మరియు చుట్టు పక్కల ప్రాంతాల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని, గ్రామస్తుల సమస్యలు పరిష్కారం చూపకుండా టైలింగ్ పాండ్ ఎత్తు పెంచేందుకు యురేనియం అధికారులు ప్రయత్నం చేస్తుండటం తో సోమవారం టైలింగ్ పాండ్ వద్ద గ్రామ ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. కేకే కొట్టాల, మబ్బు చింతలపల్లి గ్రామస్తులు సమస్యలు పరిశీలించిన తర్వాతే టైలింగ్ పాండ్ ఎత్తు పనులు ప్రారంభించాలని నిరసన వ్యక్తం చేశారు. ఆర్డీవో చిన్నయ్య అక్కడికి చేరుకోవడంతో గ్రామస్తులు అందరూ



ఆయనకు వినతి పత్రాలు సమర్పించారు ఇప్పటికైనా స్పందించి టైలింగ్ పాండ్ ఎత్తు పెంచకపోతే ఆందోళన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేస్తామని ప్రజలు రైతుల హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో వేముల తహశీల్దార్ రెడ్డి లక్ష్మీ,వి ఆర్ ఓ మనీష్,స్థానిక కణం కింద కొట్టాల మోహన్ బాబు,ప్రజలు రైతుల ఉన్నారు.